بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 6.07.2018 (Telugu)**

## ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల విశ్వాసభరిత సంఘటనల అసక్తికర ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 6.07.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. కొన్ని రోజుల నుండి నేను బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరుల గురించి ప్రస్తావించుచున్నాను. చరిత్ర కథనములలో కొందరు అనుచరుల జీవిత చరిత్ర సంఘటనలు చాలా వివరముగా లభించును. కాని చాలా మంది గురించి అతి సంక్షిప్త పరిస్థితులు మాత్రమే లభించును. ఏది ఏమైనప్పటికి బదర్ యుద్ధములో పాల్గొన్నందుకు వారికొక ప్రత్యేక స్థానము లభించెను. కనుక కొన్ని విషయములైనను ప్రస్తావించవలెను. అతి కొద్ది సమాచారము లభించిన అనుచరుల గురించి నేడు నేను ప్రస్తావింతును.

సుబైబ్ బిన్ ఖైస్ బిన్ ఈష అను అక అనుచరుడుండిరి. వారు అన్సార్‌లోని ఖజ్రజ్‌నకు చెందినవారు. బదర్ యుద్ధములో, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వారి తల్లి నామము ఖదీజ బిన్తె ఉమర్ బిన్ జైద్. వారికి అబ్దుల్లాహ్ అను నామము గల ఒక కుమారుడుండెను. అతడు చిన్నతనములోనే మృతి చెందెను. హజ్రత్ ఉబాదహ్ బిన్ ఖైస్, జైద్ బిన్ ఖైస్ వారి సోదరులు. మరో అనుచరులు హజ్రత్ ఉనైస్ బిన్ ఖితాదహ్ వుండిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. బదర్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారికి సంతానము లేకుండెను. ఒక కథనము ప్రకారము వారు అమరులైనప్పుడు ఖన్సా బిన్తె ఖుద్దామ్ వారికి భార్యగా వుండిరి.

మరో అనుచరుడు హజ్రత్ మలాఇల్ బిన్ వబ్ర వుండిరి. వారు ఖజ్రజ్‌లోని బనూ అజ్లాన్ వర్గమునకు చెందినవారు. బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వారికి జైద్, హబీబ నామము గల సంతానముండెను. వారి తల్లి ఉమ్మె జైద్ బిన్తె నజ్ల బిన్ మాలిక్. మరో కథనములో ఇట్లు వ్రాయబడినది. బదర్ యుద్ధముతో పాటు మిగతా యుద్ధములన్నిటిలో వారు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మరో అనుచరుడు హజ్రత్ నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ నజ్ల వుండిరి. వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు అమరులైరి. వారి సంతానము ముందుకు సాగలేదు. మరో అనుచరుడు హజ్రత్ వదీఅ బిన్ అమర్ వుండిరి. వారు బనూ జుహైరహ్‌కు చెందినవారు. బనూ నజ్జార్‌కు మిత్ర పక్షముగా వుండిరి. వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ రబీఅ బిన్ అమర్ వారి సోదరులు.

మరో అనుచరుడు హజ్రత్ యజీద్ బిన్ మున్జిర్ బిన్ సురహ్ వుండిరి. బనూ ఖజ్రజ్ వర్గమునకు చెందినవారు. ఉఖ్బా బైఅత్‌లో వారు పాల్గొనిరి. హజ్రత్ యజీద్ బిన్ మున్జిర్–ఆమిర్ బిన్ రబీఅ ఇద్దరిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వారు మృతి చెందినప్పుడు వారికి సంతానము లేకుండెను. వారి సోదరుడు మాఖిర్ బిన్ మున్జిర్ కూడ ఉఖ్బా బైఅత్, బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. మరో అనుచరుడు హజ్రత్ ఖ్వార్జ బిన్ హుమయ్యర్ అష్జయీ వుండిరి. బనూ ఖజ్రజ్ వర్గములోని అష్జ వర్గమునకు చెందినవారు. బనూఖజ్రజ్‌నకు మిత్ర పక్షముగా వుండిరి. వారి సోదరుని పేరు అబ్దుల్లాహ్ బిన్ హుమయ్యర్. బదర్ యుద్ధములో వారితో కలిసి పాల్గొనిరి. మరో అనుచరుడు సురాఖ బిన్ ఉమర్ వుండిరి. వీరు అన్సార్‌నకు చెందినవారు. జమాదివుల్ అవ్వల్ హిజ్రి 8వ సం॥ మౌత యుద్ధములో వారు మృతి చెందిరి. వారి తల్లి పేరు అతీల బిన్తె ఖైస్. అన్సార్‌లోని గౌరవనీయ బనూనజ్జార్ వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నెఫ్జ మౌలా అమర్ మరియు సురాఖ బిన్ అమర్ మధ్య సోదరభావము ఏర్పరిచిరి. వారు బదర్, ఉహద్, ఖన్దఖ్, ఖైబర్ యుద్ధములలో పాల్గొనిరి. ఇంకా హుదైబియహ్ శాంతి ఒప్పందము, ఉమ్రతుల్ ఖజా సందర్భమున కూడ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. రిజ్వాన్ బైఅత్‌లో పాల్గొను సత్కారము లభించిన వారిలో కూడ హజ్రత్ సురాఖ బిన్ అమర్ వున్నారు.

మరో అనుచరుడు హజ్రత్ ఉబాదహ్ బిన్ ఖైస్ వున్నారు. హిజ్రి 8వ సం॥లో మౌత యుద్ధములో వీరు మృతి చెందిరి. హజ్రత్ ఉబాద్, హజ్రత్ అమూ దర్దాకు చిన్నాన. హజ్రత్ ఉబాద్ బదర్, ఉహద్, ఖైబర్ యుద్ధములలో

ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హుదైబియహ్ శాంతి ఒప్పందములో కూడ వారు పాల్గొనిరి. మౌత యుద్ధములో వారు అమరులైరి. మరో అనుచరుడు హ్రజత్ అబుజ్జియాహ్ బిన్ సాబిత్ బిన్ నూమాన్ వుండిరి. వారు హ్రి 7వ సం॥ మృతి చెందిరి. బదర్, ఉహద్, ఖన్దఖ్ యుద్ధము, హుదైబియహ్‌లో పాల్గొనిరి. హి్రజ్రి 7వ సం॥ ఖైబర్ యుద్ధములో అమరులైరి. ఒక యూదుడు వారి తలపై దాడి చేయగా వారి తల తెగిపడిపోయినందున వారు అమరులైరి.

మరో అనుచరుడు హ్రజత్ అన్స వుండిరి. వారు ఎబిసీనియా బానిసలు కాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వేచ్ఛ ప్రసాదించిరి. వారి పేరు అన్స లేదా అబూ అన్స అని కూడ ప్రసిద్ధి చెందెను. కొందరు వారి ఉర్ఫ్ అబూ మస్రూహ్ అని కూడ చెప్తుతారు. ఇస్లాం ఆరంభములోనే హ్రజత్ అన్స ఇస్లాంలో ప్రవేశించిరి. హిజ్రత్ కాలములో మదీనా వచ్చిరి. హ్రజత్ సాద్‌బిన్ ఖైసమ అతిథిగా వుండిరి. జీవితాంతం ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవయే వారికిష్టమైన పనిగా వుండెడిది. వారెంతగా విధేయులుగా వుండిరనగా కూర్చొనుటకు కూడ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి తీసుకునేవారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి.

మరో అనుచరుడు హ్రజత్ అబూకబ్శ సలీమ్ నామము ఉర్ఫ్ అబూకబ్శ కలిగి వుండిరి. హ్రజత్ ఉమర్ హయాంలో వారు మృతి చెందిరి. వారు పారసీక బానిసలు కాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వతంత్రత ప్రసాదించిరి. వారు బదర్‌లో పాల్గొనిరి. ఇస్లాం ఆరంభ కాలములోనే వారు ఇస్లాంలో చేరిరి. వలసకు అనుమతి లభించగానే మదీనా చేరుకొనిరి. బదర్‌తో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వలస వచ్చిన తరువాత వారు హ్రజత్ కుల్సూమ్ బనిల్‌హదమ్ వద్ద నివాసముండిరి. మరో కథనము ప్రకారము వారు హ్రజత్ సాద్‌బిన్ ఖైసమ అతిథిగా వుండిరి. హ్రజత్ ఉమర్‌గా నియమితులైన మొదటి రోజే వారు మృతి చెందిరి.

మరో అనుచరుడు హ్రజత్ మర్సద్ బిన్ అబీ మర్సద్ వుండిరి. సఫర్ హిజ్రి 3వ సం॥ రజీ ప్రాంతములో వారు మృతి చెందిరి. వారు బదర్‌లో పాల్గొనిరి. వారు హ్రజత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ మిత్రపక్షము. వారు తమ తండ్రితో కలిసి బదర్‌లో పాల్గొనిరి. ఇస్లాం ఆరంభములోనే ఇస్లాంలో చేరిరి. బదర్ కంటే ముందే మదీనాకు ప్రస్థానము చేసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఔస్ బిన్ సామిత్‌నకు సోదరులుగా చేసిరి. వీరు బదర్ రోజున సబల్ అను నామము గల అశ్వముపై వచ్చిరి. రజీ వైపు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన సైన్యమునకు వీరు సైన్యాధికారిగా వుండిరని ఇబ్నె ఇస్‌హాఖ్ వ్రాసిరి. ఈ సైన్యమునకు హ్రజత్ ఆసిమ్ బిన్ సాబిత్ నాయకత్వము వహించిరని మనికొందరి భావన.

మరో అనుచరుడు హ్రజత్ అబూమర్సద్ బిన్ ఆస్ బనిల్ హుసైన్ ఘనవీ వుండిరి. వారు హిజ్రి 12వ సం॥ మృతి చెందిరి. వారు సీరియా నివాసులు. ఇస్లాం ఆరంభ కాలములోనే ఇస్లాం స్వీకరించిరి. వలసకు అనుమతి అభించగానే మదీనా చేరుకొనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హ్రజత్ ఉబాద బిన్ సామిత్‌నకు సోదరులుగా చేసిరి. హ్రజత్ అబూమర్సద్, వారి కుమారుడు మర్సద్ మదీనాకు వలస వచ్చినప్పుడు ఇద్దరు హ్రజత్ కుల్సూమ్ బనిల్‌హదమ్ వద్ద నివాసముండిరి. హ్రజత్ అబూమర్సద్ యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వుండిరి. హ్రజత్ అబూమర్సద్‌నకు చరిత్రలో మరో స్థాయి కూడ గలదు. అనగా హ్రజత్ హాతిబ్ అబీ బల్త మక్కా విజయము కంటే ముందు ఒక మహిళ ద్వారా మక్కా వాసులకు ఒక రహస్య సందేశము పంపిరి. ఈ ఉత్తరమును తెచ్చుటకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బృందమును పంపిరి. అందులో హ్రజత్ అబూమర్సద్ కూడ వుండిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక హదీసు కూడ వారు తెలిపిరి. హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 12వ సం॥ 66 సం॥ల వయసులో వారు మృతి చెందిరి.

మరో అనుచరుడు హ్రజత్ సులీత్ బిన్ ఖైస్ బిన్ అమర్ వుండిరి. హిజ్రి 14వ సం॥ వారు మృతి చెందిరి. హ్రజత్ సులీత్ బిన్ ఖైస్ మరియు హ్రజత్ అబూసల్మ ఇద్దరు ఇస్లాం స్వీకరించిన తరువాత బనూ ఔదీ వంశపు అదీ బిన్ నజ్జార్ విగ్రహములను పగులగొట్టిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు వారి ఒంటె బనూ అదీ గృహము వద్దకు చేరుకొనెను. అప్పుడు హ్రజత్ సులీత్ బిన్ ఖైస్ అబూసులీత్, అసీరహ్ బిన్ అబూ ఖ్వారిజ ఆపుటకు ప్రయత్నించిరి. కాని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా ఒంటెను వీడండి!

ఇప్పుడిది దైవాదేశము ప్రకారము నడుచుచున్నది. అల్లాహ్ తఆలా కోరిన చోట ఇది స్వయముగా కూర్చొనును. హ్రజత్ సులీత్ బదర్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ్రజత్ ఉమర్ ఖిలాఫత్ కాలములో జిస్ర్ బిన్ అబీ ఉబైద్ యుద్ధములో హిజ్రి 14వ సం॥లో అమరులైరి.

మరో అనుచరుడు ముజర్ బిన్ జియాద్ వుండిరి. ఉహద్ యుద్ధములో వారు అమరులైరి. వారి ఉర్ఫ్ ముజర్. అనగా లావు శరీరము గల వ్యక్తి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ముజర్‌ను ఆకిల్ బిన్ బకీర్‌నకు సోదరులుగా చేసిరి. హ్రజత్ ముజర్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లు తెలిపిరి. అబూ బఖ్తరీని హత మార్చకూడదని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా మక్కాలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఇబ్బంది పెట్టకుండా ప్రజలను అతడు నివారించెను. అందుకే అతన్ని హతమార్చుకూడదని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పియుండిరి. అతడు స్వయాన ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇబ్బందికి గురిచేసేవాడు కాదు. బనూ హాషిమ్, బనీ ముత్తలిబ్‌నకు విరుద్ధముగా ఖురైషీలు చేసిన ఒప్పందమునకు వ్యతిరేకంగా అతడు నిలబడెను. అబూబఖ్తరితో హ్రజత్ ముజర్ కలిసి మిమ్ములను హతమార్చకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ము ఆదేశించిరని తెలిపెను. అబూబఖ్తరి వెంట అతని స్నేహితుడొకడుండెను. నా స్నేహితుని గురించి ఏ ఆదేశముందని అబూబఖ్తరి ప్రశ్నించిరి. అల్లాహ్ ప్రమాణము! మేము నీ స్నేహితున్ని విడిచిపెట్టమని హ్రజత్ ముజర్ అనిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ ఒక్కని గురించే మమ్ము ఆదేశించిరి. అటులైనచో మేమిద్దరం కలిసి మరనిస్తాము. నేను నా జీవితము కొరకు నా స్నేహితున్ని విడిచిపెట్టినానని మక్కా స్త్రీలు మాట్లాడుకోవడం నాకిష్టము లేదు. వారిద్దరు వారితో యుద్ధమునకు సిద్ధమైరి. ముజర్ అతన్ని హతమార్చిరి. హ్రజత్ ముజర్ సంతానము మదీనా, బగ్దాద్‌లో వుండెను. అబీ వాయిజ కథనము ప్రకారము ఉహద్ అమరులలో ముజర్ బిన్ జియాద్, నూమాన్ బిన్ మాలిక్, అబ్దహ్ బిన్ హస్సాస్ ముగ్గురు ఒకే సమాధిలో సమాధి చేయబడిరి.

మరో అనుచరుడు హ్రజత్ హబ్బాబ్ మున్జిర్ బిన్ జమూహ్ వుండిరి. హ్రజత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో వీరు మృతి చెందిరి. హ్రజత్ హబ్బాబ్ మున్జిర్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వారు స్థిరముగా నిలబడిరి. మరణించుటకు బైఅత్ (ప్రతిజ్ఞ) చేసిరి. బదర్ యుద్ధములో ఇస్లాం సైన్యము విడిది చేసిన ప్రాంతము గురించి హ్రజత్ హబ్బాబ్ మున్జిర్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇట్లడిగిరి. మీరు దైవాదేశానుసారము ఈ ప్రాంతమును ఎన్నుకొన్నారా లేక యుద్ధ ఆలోచనతో ఎన్నుకొన్నారా? దీని గురించి ఎలాంటి దైవాదేశము లేదు. కనుక నీవు ఏదైనా అభిప్రాయము ఇవ్వదలచినచో ఇవ్వవచ్చునని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అందుకు హ్రజత్ హబ్బాబ్ మున్జిర్ ఇట్లనిరి. నా దృష్టిలో ఈ స్థలము మంచిగా లేదు. ముందుకు వెళ్ళి ఖురైష్‌నకు సమీపములో వున్న చెలిమను ఆక్రమించుకొనుట మంచిది. ఆ చెలిమ గురించి నాకు తెలుసు. దాని నీరు తియ్యగా, చాలినంత వుండును. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అభిప్రాయమును ఇష్టపడిరి. ఖురైషీయులు అప్పటి వరకు ఒక పర్వతము వెనుక విడిది చేసినందున ఆ చెలిమ వద్ద ఎవరు లేకుండిరి. కనుక ముస్లిములు ముందెకెళ్ళి ఆ చెలిమను ఆక్రమించుకొనిరి.

హ్రజత్ జిబ్రీల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించి ఇట్లనిరి. హ్రజత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ అభిప్రాయమే సరైనది. ఓ హబ్బాబ్ నీవు చాలా వివేకవంతమైన సలహా ఇచ్చినావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయపడిరి. బదర్ యుద్ధములో ఖజ్రజ్ పతాకము హ్రజత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ వద్ద వుండెను. బదర్ యుద్ధములో పాల్గొన్నప్పుడు హ్రజత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ వయసు 33 సం॥లుండెను. తమ ప్రతినిధులతో ఖురైష్ సైన్యము సమీపమునకు వచ్చినదని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినప్పుడు శత్రువుల సంఖ్య, శక్తిని తెలుసుకొని రావలెనని వారు హబ్బాబ్ బిన్ మున్జిర్‌నకు ఆదేశమిచ్చిరి. హబ్బాబ్ రహస్యముగా వెళ్లి అతి తెలివితో కొద్ది సమయములోనే తిరిగి వచ్చి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పరిస్థితి మొత్తం వివరించిరి. ఖురైజ రోజు. నజీర్ రోజున కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అభిప్రాయము ప్రకారము నడుచుకొనిరి. హ్రజత్ ఉమర్ ఖిలాఫత్‌లోనే వారు మృతి చెందిరి. హ్రజత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ ఇట్లు ఉల్లేఖించిరి. హ్రజత్ జిబ్రీల్ అలైహిస్సలాం హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు

వేడుకొనిరి. రెండు విషయములు అనగా మీరు మీ అనుచరులతో కలిసి ప్రపంచములోనే వుండుట లేదా వరములతో కూడిన స్వర్గములలో స్థిరముగా నుండు వరముల వాగ్దానములతో తమ అల్లాహ్ వైపు తిరిగి వచ్చుటలో మీకు ఏది ఎక్కువ ఇష్టము? మీ సలహా ఏమిటని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను అడిగిరి. మీరు మా దగ్గరే వుండుట మాకు ఎక్కువ ఇష్టమని అనుచరులు అనిరి. హజ్రత్ హబ్బాబ్ బిన్ మున్జిర్ వైపు వారు చూస్తూ నీకేమైనది? నీవు ఏమి పలకడం లేదని అనిరి. మీ అల్లాహ్ మీ కొరకు ఏది ఇష్టపడెనో దానిని మీరు అవలంభించండని నేను వేడుకొంటిని. వారు సల్లం నా మాటను ఇష్టపడిరి.

హజ్రత్ రఫా బిన్ రాఫి బిన్ మాలిక్ బిన్ అజ్లాన్ అను మరో అన్సారి అనుచరుడుండిరి. హజ్రత్ అమీర్ ముఆవియా హయాంలోని ఆరంభ రోజులలో వారు మృతి చెందిరి. యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారి ఇద్దరు సోదరులు ఖలాద్ బిన్ రాఫి, మాలిక్ బిన్ రాఫి కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ మఆజ్ తన తండ్రి హజ్రత్ రఫా బిన్ రాఫితో ఇట్లు ఉల్లేఖించిరి. వారి తండ్రి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారిట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు జిబ్రీల్ వచ్చి, ఇట్లనిరి. మీరు ముస్లిములలో బద్రీ అనుచరులకు ఏ స్థానమిస్తున్నారు. ఉత్తమ ముస్లిమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి. బదర్ యుద్ధములో పాల్గొన్న దేవదూతలు కూడ ఉత్తములని హజ్రత్ జిబ్రీల్ అలైహిస్సలాం అనిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక సంఘటనను మరింత వివరించదలచితిని. అమ్మార్ బిన్ యాసిర్‌ను హత్య చేసిన వారు ద్రోహుల వర్గమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నట్లు నేను విన్నానని హజ్రత్ అమర్ బిన్ ఆస్ తెలిపిరి. హజ్రత్ అమీర్ ముఆవియ సైన్యము హజ్రత్ అమ్మార్‌ను హత్య చేసెను. ఈ విషయము గురించి కొందరు ఇట్లు ప్రశ్నిస్తారు. వీరు ద్రోహుల వర్గమైనప్పుడు ఇంత గౌరవముగా వీరినెందుకు గుర్తు చేస్తారు. హజ్రత్ అమీర్ ముఆవియాకు జమాఅత్ సాహిత్యములో కూడ ఒక ప్రత్యేక స్థానము గలదు. మొదటి విషయమేమనగా అనుచరులకు ఒక స్థాయి గలదు. ఎవరు క్షమించబడుతారో ఎవరు క్షమించబడరో చెప్పే అర్హత మనకు లేదు. అబూజుహాతో ఒక కథనమిట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఉత్తమ శిష్యులలో ఒకరు అమర్ బిన్ షర్‌హబీల్ అబూమైసరహ్ కూడ వుండిరి. వారు స్వప్నములో ఇట్లు చూచిరి. ఒక సశ్యశ్యామలమైన తోట వున్నది. ఇందులో కొన్ని గుడారాలు వేయబడినవి. వాటిలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ కూడ వుండిరి. మరికొన్ని గుడారాలు కూడ వుండెను. వాటిలో జుల్‌ఖలా కూడ వుండిరి. ఇదెలా జరిగినదని అబూమైసరహ్ అడిగిరి. వీరు పరస్పరం జగడమాడి, యుద్ధము చేసిరి. అల్లాహ్ తఆలా అతి క్షమాగుణ ప్రపూర్ణుడని వీరు విశ్వసించిరి. అందుకే అక్కడ వారు గుమి కూడిరి. కనుక ఈ విషయములను అల్లాహ్‌కే వదిలిపెట్టవలెను. ఈ విషయములు, విభేదాలకు తమ హృదయములలో స్థానమిచ్చుట మన పనికాదు. ఇందుకే ముస్లిములలో విభేదమేర్పడినది. దీని ఫలితము నేడు మనము చూస్తున్నాము. ఇవి మన కొరకు కూడ గుణపాఠములే. వీటిని పట్టుకొని కూర్చునే బదులు ఐక్యత ఏర్పరచుకోవలెను. మనమందరము సదా ఒక్కటిగా వుండుటకు, సత్కార్యములలో ముందడగు వేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.........................................................................

.........................................................................

.........................................................................